


# మనం

MANAM

చిత్తూరు । తిరుపతి

మంగళవారం 09 జూన్ 2026

4 పేజీలు





# చంద్రబాబుగారు.. మామిడి రైతుల గోడు పట్టదా..!

- మామిడికి గిట్టుబాటు ధర కల్పించడంలో మీనమేషాలెందుకు.?
- రైతుల సంక్షేమంపై ఎందుకీ చులకన..!
- సొంత జిల్లాలో రైతుల ఆవేదనలను ఆలకించండి




తిరుపతి జూన్ 8 మనం న్యూస్:నేను రైతు బిడ్డను. రైతు పడే బాధను అర్థం చేసుకోగలను. టీడీపీ ప్రభుత్వ హయాంలోనే రైతులను అన్ని విధాలా ఆదుకునేది మేమే.. అంటూ ప్రతి సభల్లోను నొక్కి వక్కాణిస్తారు. కానీ, వేదికలపై ఉపన్యాసాలకు, రైతుల సంక్షేమ విషయంగా వాస్తవాలకు ఏ మాత్రం పొంతన వుండదు. అంతెందుకు ఆయా సీజన్‌లో రైతులు వేరుసెనగ, వరి, ఉద్యాన పంటలు పండిస్తారు. అయితే వారికి గిట్టుబాటు ధర విషయంగా నానా అవస్థలు పడుతుంటారు. వర్షాభావ పరిస్థితులు, ప్రకృతి వైఫల్యాలను తట్టుకొని పంటలు పండిస్తారు. కానీ, గిట్టుటబాటు ధరకు వచ్చే సరికి ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. అసలు యూరియా, క్రిమిసంహారక మందుల పంపిణీలోనే సైతం చాలీచాలక సరఫరా వుంటుంది.ఎటు చూసినా రైతు ఎదురీత సమస్యలే. అందుకే చంద్రబాబు గారూ.. సీఎంగాను, రైతు బిడ్డగానూ రైతుకు చేసిందేమిటో ఆలోచించు. నిజంగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే మామిడి రైతులకు గిట్టుబాటు ధరకల్పించి ఆదుకోవాల్సిన వుంది. అప్పుడే రైతులు హర్షిస్తారు. లేదంటే రైతు ఆందోళనతో ప్రభుత్వానికి చెడ్డపేరు తప్పదు. ఈ సత్యాన్ని గ్రహించి మామిడి రైతుకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై వుంది.చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో మామిడి పంటపై రైతులు ఆదారపడి జీవిస్తున్నారు. ఎకరాలకు ఎకరాల మామిడి తోపులున్నాయి.కానీ,ఆరుగాలం కష్టించి మామిడి చెట్టును కంటి రెప్పలా, కన్నబిడ్డలా కాపాడుకుంటూ వస్తున్నారు. అయితే సీజన్ వచ్చేసరికి కోత కోసేనాటికి గిట్టుబాటు ధరతో అల్లాడుతున్నారు. దామలచెరువు ఏరియాలలో టన్ను మామిడి 4 వేల రూపాయల అమ్ముతుంటే చంద్రగిరి ప్రాంతంలో టన్నుపురి తోతాపురి 4వేలు అమ్ముతున్నారు.మామిడి గుజ్జు పరిశ్రమంలో అయితే 6 రూపాయలు అమ్ముతున్నారు.ఒక రైతు నాలుగు టన్నుల తోతాపురి మామిడి కాయలు మార్కెట్ కి తోలాలంటే 10,000 రూపాయలు ఖర్చవుతుంది. 4 టన్నులు 4వేలు వంతున రైతుకు 16వేల రూపాయలు వస్తుంది.10వేల రూపాయలు ఖర్చుల పోను ఆ రైతుకు మిగిలేది కేవలం 6వేల రూపాయలు రూపాయలు. సంవత్సరం పాటికి రైతు కష్టానికి దక్కే విలువ 6 వేల రూపాయలు ఉమ్మడి జిల్లాలోని మామిడి రైతు సంఘాలు గత నెల నుంచి అధికారులపై ఒత్తిడి తెస్తున్న మామిడి రైతులను ఆదుకోవాలని విన్నవించుకున్న నిమ్మకు నీరెత్తినట్టు అధికారులు ఉంటున్నారే గాని గిట్టుబాటు ధరలు కల్పించే విధంగా మామిడి గుజ్జు వ్యాపారులతోనూ ప్రభుత్వం పైన ఒత్తిడి తేలేకపోతున్నారు.ఇలా అయితే మామిడి తోపులను సమూలంగా తొలగించడమే తప్ప రైతుకు వేరే మార్గమే లేదని వాపోతున్నారు. జిల్లాలోని రాజకీయ నాయకులైన, ఎమ్మెల్యేలు, ఎంపీలకు, అస్సలు మామిడి రైతులుగోడు పట్టించుకోవడమే లేదు. ప్రజాప్రతినిధులపై మామిడి గుజ్జు పరిశ్రమ యాజమాన్యులతో కుమ్మక్కై రైతులను నట్టేట ముసుస్తున్నారని ఆరోపనలు ఉన్నాయి.ఏది ఏమైనా ప్రజాప్రతినిధులుగా జిల్లా యంత్రాంగాన్ని,మామిడి గుజ్జు పరిశ్రమల యాజమాన్యంను. మామిడి కాయల మండి వ్యాపారస్తులను సమన్వయం చేసుకొని ఒక సమావేశం నిర్వహించి రైతుల కష్టాలు పై చర్చిస్తే రైతులకు ఏమైనా మంచి జరుగుతుందేమో అని ఆలోచన రైతులలో ఉంది. అయితే ఉమ్మడి జిల్లాలోని ప్రజా ప్రతినిధులకు మామిడి రైతుల ఆర్తనాదాలు వినపడటం లేదేమో అని అనిపిస్తుంది. మామిడి గిట్టుబాటు ధర లేక నష్టమని తెలిసిన మామిడి తోటకు వెళుతున్న రైతులకు సెల్యూట్ ఇది మామిడి రైతుల కన్నీటి గాథ ఏడాది పొడవునా మామిడి తోటను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వానలు రావాలని దేవున్ని ప్రార్థిస్తాడు, రైతు చీడపీడలు రాకూడదని మామిడి చెట్లుకు పూతదశలో మందులు కొడుతూ,అప్పు చేసి ఎరువులు మిగతా 2పేజీలో

## ఒక్కొక్క వార్డు నుండి 300 మందికి ఏమాత్రం తగ్గకుండా జనాన్ని తరలించాలి....



- మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ..

తిరుపతి, మే 8 మనం న్యూస్ : కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన విజయోత్సవ సభకు తిరుపతి నగరంలోని ఒక్కొక్క వార్డు నుండి 300 మంది కార్యకర్తలకు ఏమాత్రం తగ్గకుండా జన సమీకరణ చేయాలని నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ నేతలకు ఆదేశించారు. సోమవారం తిరుపతి కోపరేటివ్ టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పులిగోరు మురళీ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మూడవ క్లస్టర్ లోని వార్డు అధ్యక్షులు, కో యూనిట్ ఇన్చార్జిలు, కమిటీ నాయకులతో సుగుణమ్మ పులిగోరు నాగరత్నమ్మ నిలయంలో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తిరుపతి నగరంలోని 50 డివిజన్ల పరిధిలో ఒక్కొక్క డివిజన్ నుంచి 300 కు ఏ మాత్రం పార్టీ కార్యకర్తలు తగ్గకుండా రెండేళ్ల పాలన సక్సెస్ సభకు తరలించాలని చెప్పారు. డివిజన్లో వారీగా సభాస్థలికి జనాలను తరలించేందుకు ఆటోలను ఏర్పాటు చేయాలని స్థానిక నేతలకు సూచించారు. పులిగోరు మురళీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రములో రెండేళ్ల పాలనలో ఇచ్చిన హామీలు అన్నిటిని నెరవేర్చి ప్రజా ప్రభుత్వంగా ప్రజల ఆశీర్వాదములు ఉన్నాయన్నాయన్నారు. మేనిఫెస్టోలో చెప్పిన విధంగా హామీలన్నిటిని నెరవేర్చడం జరిగిందని, రాబోయే మూడేళ్ల కాలంలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెంది దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, యువ నాయకులు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ల నేతృత్వంలో తయారు కాబోతోందని పులిగోరు మురళి కృష్ణారెడ్డి చెప్పారు. ఈ సమావేశంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కంకణాల రజనీకాంత్ నాయుడు, పార్టీ నాయకులు హేమంత్ కుమార్ యాదవ్, దొడ్డారెడ్డి రామకృష్ణారెడ్డి, భరణి యాదవ్, రామదాసు ముని రామయ్య, ఆరో వార్డు అధ్యక్షులు గంజి సుధాకర్ రెడ్డి, యూనిట్ ఇంచార్జ్ ఎస్ వి ఎం వెంకటేష్, 11వ డివిజన్ ఇంచార్జ్ పవన్ శరత్ చౌదరి, 11, 27, 32 డివిజన్ల టీడీపీ అధ్యక్షులు భాస్కర్, దేవా చారి, నాగ ప్రతాప్ మునిరాజా మునిశేఖర్ రాయల్, నాయకులు పాల్గొన్నారు.


## టీటీడీకి రూ.10 లక్షలు విరాళం



హైదరాబాద్/తిరుమల,జూన్ 08,మనం న్యూస్:హైదరాబాద్ కు చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ భూరం తిరుమల దీక్షిత్ అనే భక్తుడు సోమవారం టీటీడీ శ్రీ ఎస్వీ అన్నదానం ట్రస్టు కు రూ.10 లక్షలు విరాళంగా అందించారు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు కి హైదరాబాద్ లోని కార్యాలయంలో విరాళం డీడీని దాత అందజేశారు.ఈ కార్యక్రమంలో దాత తండ్రి రిటైర్డ్ ఇంజినీర్ బి. జగదీశ్వర్, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి తిరుపతి రాక


- జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్



తిరుపతి, జూన్ 08, మనం ఈ: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాలో ఒక రోజు పర్యటించనున్న నేపథ్యంలో నేడు (జూన్ 09)న తిరుపతికి విచ్చేయనున్నారని జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా మంగళవారం ఉ.10.40 గం.లకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుంటారన్నారు. అనంతరం తిరుపతి రూరల్ మండల పరిధిలో గల దామినేడు గ్రామం వద్ద ఉన్న మహీంద్రా షో రూమ్ సమీపంలో ఏర్పాటు చేసిన ఎన్ డి ఏ బహిరంగ సభలో పాల్గొంటారన్నారు. కార్యక్రమం ముగించుకుని మధ్యాహ్నం 2 గం.లకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని హెలికాప్టర్ లో ఉండవల్లి చేరుకుంటారని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## తిరుమలలో మరోసారి భద్రతా వైఫల్యం

- క్యూ కాంప్లెక్స్ కంపార్ట్మెంట్లలో వీడియోలు తీసి సోషల్ మీడియాలో పోస్ట్..



తిరుమల, జూన్ 08, ఆంధ్ర మనం: తిరుమల కొండపై భద్రతా వైపల్యం కొనసాగుతుంది. ఈ సారి ఏకంగా మూడు ప్రాంతాల్లో తనికీలు దాటుకుని వైకుంఠం కంపార్ట్ మెంట్ లో భక్తుడు రీల్స్ తీసి భక్తులు నేలపై పడుకున్న దృశ్యాలు పోస్ట్ చేశాడు... వందల మంది తనికీ సిబ్బంది వున్నా... ఆదివారం నాడు మొబైల్ ఫోన్ లు తీసుకెళ్లడం నిషేధం ఉన్న ఫోన్ తీసుకెళ్లి వీడియో లు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయడం శ్రీవారి భక్తుల్లో తీవ్ర చర్చనీయాంశం అయ్యింది. ఇక్కడ పనిచేస్తున్న విజిల్స్ అధికార యంత్రాంగం నిర్లక్ష్యంపై తీవ్ర విమర్శలు వినపడుతున్నాయి. శ్రీవారి దర్శనం కి క్యూలోకి భక్తులు వెళ్ళేసమయంలోనే డిపాజిట్ చేయించి ఉంటే టిటిడి పై విమర్శలు వచ్చేవి కావు. ఉన్నతాధికారులు స్పందన కరువైంది...తప్పు జరిగిన చోటు చర్యలకు ఉపక్రమిస్తే సిబ్బంది జాగ్రత్తపడుతారు.జరిగిన తప్పులను అధికారులు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



## గోమాతను రక్షిద్దాం అంటూ ర్యాలీ

2

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో

## అందిన అర్జీలను వేగంగా నిర్ణీత గడువులోపు పరిష్కారించాలి

- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్




చిత్తూరు, జూన్ 8 మనం న్యూస్: పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీలను వేగంగా, లబ్ధిదారుల సంతృప్తి స్థాయిని పెంచేలా..నిర్ణీత గడువులోపు పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు. చిత్తూరు జిల్లాలోని కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ అమలులో భాగంగా కలెక్టరేట్లో సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించున్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, కలెక్టర్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.రాజేంద్రన్ , కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజల నుంచి అర్జీ స్వీకరించే కార్యక్రమంలో, చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్ కుసుమ కుమారి, తదితర అధికారులతో కలిసి హాజరై, జిల్లా చుట్టుపక్కల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలు స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం, సమగ్రమైన విచారాణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారాలను వేగంగా అందించాలన్నారు. లబ్ధిదారుల సంతృప్తి స్థాయిని పెంచే లక్ష్యంతో ప్రతి అర్జీని తప్పనిసరిగా గడువులోపు పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. అర్జీలు పరిష్కార పురోగతిని ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. పిజిఆర్ఎస్ కార్యక్రమం నందు ప్రజల నుంచి వివిధ సమస్యలపై 241 వినతలు స్వీకరించారు.వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు సమస్యలను జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్, మరియు , ఆర్డిఓ డిప్యూటీ కలెక్టర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## డియస్సి అవకతవకలపై సిబిఐ ఎంక్వయిరీ వెయ్యాలని

- కలెక్టరకు వినతి

రామసముద్రం, జూన్ 8 మనం న్యూస్ :మదనపల్లి లో జరిగినటువంటి దగా డియస్సి పైన వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల ప్రకారం డీఎస్సీ లో జరిగిన అవకతవకలు మీద సిబిఐ ఎంక్వైరీ చేయాలని వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు టి జే ఆర్ సుధాకర్ బాబు, రాష్ట్ర ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కనకారావు సూచనల ప్రకారం ఈరోజు మదనపల్లి కలెక్టరేట్ నందు కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అంతకుముందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఆ తర్వాత కలెక్టర్ ఆఫీస్ కి వెళ్లి కలెక్టర్ గారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది. డీఎస్సీ ఉద్యోగాల ఎంపికలో అవినీతి జరిగిందని కనుక సిబిఐ తో ఎంక్వైరీ చేయాలని కోరడమైనది. ఈ కార్యక్రమం లో వైఎస్ఆర్సిపి ఎస్సి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యల్లయ్య, రాష్ట్ర కార్యదర్శి హరి, జిల్లా అధ్యక్షులు అంజనప్ప , జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్, నియోజక వర్గ అధ్యక్షులు ప్రసాద్, వెలుగు చంద్ర, మండల్ సేకరటరీ అంబరీష్, ఎస్సి మహిళా నాయకురాలు మణి, మాల తోటి నరేష్, ఎస్సి నాయకులు,పాల్గొన్నారు.



## నేడు తుమ్మలగుంటలో వైఎస్ఆర్‌సీపీ ఇండోర్ మీటింగ్, ఫొటో ఎగ్జిబిషన్

తిరుపతి రూరల్ జూన్ 8 మనం న్యూస్: చంద్రగిరి నియోజకవర్గంకు సంబంధించి వైఎస్ఆర్‌సీపీ ఇండోర్ మీటింగ్, ఫొటో ఎగ్జిబిషన్‌లకు తుమ్మలగుంట వేదికవుతోంది. చంద్రబాబు ప్రభుత్వ రెండేళ్ల పాలనలో యువత, మహిళలు, రైతులు, విద్యార్థులకు జరిగిన అన్యాయాలు, నెరవేరని హామీలను ప్రజలకు తెలియజేయనున్నట్టు చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్‌సీపీ ఇన్ చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం మంగళవారం ఉదయం 10 గంటలకు తుమ్మల గుంటలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరుగుతుందన్నారు. గత రెండేళ్లుగా చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ చేపట్టిన నిరసనలు, ఉద్యమాలు, ప్రజా సమస్యలపై పోరాటాలు, అవినీతి, అక్రమాలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై జరిగిన భౌతిక దాడులకు సంబంధించిన




## జన సేన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి నాదెండ్ల కు ఆహ్వానం.

శ్రీ కాళహస్తి, జూన్ 08,మనం న్యూస్. నియోజకవర్గ జన సేన పార్టీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవానికి ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాలు, ఆహారం మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కి ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొట్టె సాయి ఆహ్వానం పలికారు. మంత్రి కార్యాలయంలోకలసి ప్రజల సంక్షేమం కోసం ,పార్టీ కార్యకర్తలు అభివృద్ధి కోసం, జనసేన పార్టీ శాశ్వత కార్యాలయ ప్రారంభోత్సవ వేడుకకు రావాలని సాదరంగా వారిని ఆహ్వానించారు. చైర్మన్ సాయి తో పాటు శ్రీ కాళహస్తి ఆలయ బోర్డు మెంబర్ పగడాల మురళి పాల్గొన్నారు.

## వేరుశనగ విత్తనాల కొరకు ఆర్ బి కే నందు నమోదు చేయించుకోవాలి

- ఏవో మోహన్ కుమార్.



చౌడేపల్లి జూన్ 8 మనం న్యూస్: వేరుశనగ విత్తనాల కొరకు రైతులు సచివాలయాలలో నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి మోహన్ కుమార్ తెలిపారు స్థానికంగా ఆయన మాట్లాడుతూచౌడేపల్లి మండలంకు 1100 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు కేటాయించారన్నారు అన్ని రైతు సేవా కేంద్రాలలో ఈనెల తొమ్మిది నుంచి రిజిస్ట్రేషన్లు చేస్తారన్నారు వేరుశనగ విత్తనాలు కావలసిన రైతులు తమ పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్, ఆధార్ కు లింక్ అయిన మొబైల్ ఫోన్ తీసుకొని తమ రైతు భరోసా కేంద్రంకు వెళ్లి పొందవచ్చునన్నారు

రిజిస్ట్రేషన్ చేసుకొని డబ్బు చెల్లించిన రైతులకు మాత్రమే విత్తనాలు వచ్చిన తరువాత ఇస్తారన్నారు రిజిస్ట్రేషన్ చేసుకోని రైతులకు విత్తనాలు ఇవ్వబడవన్నారు . 30 కేజీల బస్తా పూర్తి ధర రూ. 3060లు సబ్సిడీ రూ. 1224లు పోను రైతు రూ. 1836లు చెల్లించాలన్నారు



## సోము ఉమాపతికి ఘన సత్కారం

తిరుపతి జూన్ 8 మనం న్యూస్ : తిరుపతికి చెందిన ప్రముఖ గాయకులు ఘంటసాల శిష్యుడు సోము ఉమాపతికి సోమవారం ఘనంగా సత్కారం లభించింది గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా 40 రోజులపాటు విద్యార్థులకు కళాకారులకు తన అనుభవంతో సంగీతం, నాటక రంగాలపై శిక్షణ ఇచ్చిన కళాకారులు సోము ఉమాపతిని జిల్లా గ్రంథాలయ కమిటీ ఘనంగా సత్కరించి మెమొంటోను బహుకరించారు. ఈ సందర్భంగా రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక త్యాగరాజు మండపం వద్ద సోము ఉమాపతిని ఘనంగా సత్కరించారు. తమ కళాకారుడు సోము ఉమాపతి సంగీతం నాటక రంగంపై విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్,సభ్యులు కొట్టే సుబ్రహ్మణ్యం రెడ్డి, పురోహితుడు సురేష్ స్వామి, పొన్నాల జేజిరెడ్డి, తులసి రామ్ నాయుడు, కే ప్రతాప్, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, గాయకులు పద్మనాభం, రామకృష్ణారెడ్డి, మల్లారపు రవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనకు విస్తృత ఏర్పాట్లు పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ డా ఎస్





తిరుపతి, జూన్ 8, మనం న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 9వ తేదీన తిరుపతి జిల్లా పర్యటన సందర్భంగా ఏర్పాట్లను పగడ్బందీగా చేపట్టాలనీ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు.సోమవారం ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా స్థానిక దామినేడు వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ముఖ్యమంత్రి హాజరుకానున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ జిల్లా ఎస్ పి ఎల్ .సుబ్బారాయుడు, జాయింట్ కలెక్టర్ గోవిందరావు, చంద్రగిరి, తిరుపతి ఎమ్మెల్యేలు పులివర్తి నాని, ఆరని శ్రీనివాసులు, టిటిడి బోర్డు మెంబర్ పనబాక లక్ష్మి, తిరుపతి ఎం ఎల్ ఏ ఆరని శ్రీనివాసులు, శాప్ చైర్మన్ రవి నాయుడులతో కలిసి పరిశీలించారు. విధులు కేటాయించిన అధికారులు బాధ్యతగా నిర్వహించాలని, ఎలాంటి లోటు పాట్లు లేకుండా భద్రత ఏర్పాట్లు ఉండాలని తెలిపారు. పర్యటన సందర్భంగా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, వైద్య సేవలు, అత్యవసర సదుపాయాలు, భద్రతా చర్యలు మరియు ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ , ప్రజాప్రతినిధులు, పోలీసు, రెవెన్యూ మరియు ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## పూతలపట్టు తాసిల్దారుగా బాధ్యతలు తీసుకున్న ఉదయ్ సంతోష్!




పూతలపట్టు జూన్ ,8 మనం న్యూస్ :పూతలపట్టు మండల తాసిల్దారుగా సోమవారం ఉదయ్ సంతోష్ బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందువి. కోట మండల తాసిల్దారుగా విధులు నిర్వహించినట్లు తెలిపారు. పూతలపట్టులో తాసిల్దార్ గా పని చేస్తున్న రమేష్ బాబు కుప్పానికి బదిలీ పై వెళ్లడంతో తను వి. కోట నుండి పూతలపట్టు తాసిల్దారుగా బాధ్యతలు స్వీకరించినట్లు పేర్కొన్నారు . సోమవారం ఆయన మనం న్యూస్ రిపోర్ట్ తో మాట్లాడుతూ తన స్వస్థలంకడప జిల్లా అనితెలిపారు.చిత్తూరు జిల్లా నందు కొంతకాలంగా పనిచేసిన అనుభవం ఉందన్నారు కర్నూల్ నందు ఎన్నికల, డి టిగా ,అనంతరం తిరుపతి నందు పనిచేయడం జరిగిందన్నారు. అనంతరం వి.కోట తాసిల్దారుగా పనిచేసినట్లు తెలిపారు. మండలంలోని ప్రజలు, రైతులకు, అవసరాల అనుగుణంగా,ప్రజా సమస్యలను పరిశీలించి వీలైనంత త్వరగా పరిష్కారం చేస్తామన్నారు. రెవెన్యూ డిపార్ట్మెంట్లో ముఖ్యంగా రైతులు ఎదుర్కొనే ప్రధాన సమస్య భూ సమస్యఅన్నారు. అలాంటి వాటిని పరిశీలించి రైతులకు ఇబ్బందులు లేకుండా న్యాయం చేస్తానని ఆయన పేర్కొన్నారు. బాధ్యతలు తీసుకున్న తాసిల్దార్ ఉదయ్ సంతోషంకి కార్యాలయ సిబ్బంది లోకేశ్వరి మని కృష్ణ కవిత వీ,ఆర్,ఏ,లు తదితరులుపూల బోకేలుఇచ్చి అభినందనలు తెలిపారు.

## కూడళ్ళు, డివైడర్లను పరిశుభ్రంగా ఉంచండి.

● కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి

నగరంలోని ప్రదాన కూడళ్ళు, డివెడర వద చెతచెదారం తొలగించి పరిశుభ్రంగా



ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి పారిశుధ్య సిబ్బందిని ఆదేశించారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా సోమవారం ఉదయం నగరంలోని ఆర్టీసీ బస్టాండ్, గాంధీ విగ్రహం తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. ప్రధాన కూడళ్ళు, డివైడర్ల మధ్య పిచ్చి మొక్కలు, చెత్తచెదారం ఎక్కువగా ఉందన్నారు. నగరంలోని అన్ని ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రంగా ఉంచాలని తెలిపారు. అలాగే ఎండిపోయిన మొక్కలను తొలగించి, ఖాళీగా ఉన్న ప్రాంతాల్లో కొత్త మొక్కలు నాటి సంరక్షించాలని ఉద్యానవన శాఖ అధికారికి సూచించారు. రోడ్లపైన ఉన్న చెత్త ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. కాలువల్లో చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని, కాలువల్లో చెత్త తొలగించాలని సూచించారు. ప్రకాశం పార్కు వెనుక వేస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి నాణ్యతతో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో శానిటరీ సూపర్ వైజర్ సుమతి, పారిశుధ్ధ్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఏఐస్క్రీనింగ్ పై అంగన్వాడీలకు ట్రైనింగ్



పూతలపట్టు /ఐరాల జూన్, 8 మనం న్యూస్: పిల్లల బ్రెయిన్ డెవలప్మెంట్ కోసం ఏ నోబుల్డ్ స్క్రీనింగ్ పై సోమవారం అంగన్వాడి కార్యకర్తలకు ఐరాల మండల ఐ,సి,డి,ఎస్, ప్రాజెక్ట్ అధికారిని సి,డి,పి,ఓ, నిర్మల ఆధ్వర్యంలో అంగన్వాడీలకు కార్యకర్తలకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా 0.6 సంవత్సర పిల్లల వారి యొక్క పోషకాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. అనంతరం కాణిపాకం వైద్యాధికారిణి డాక్టర్ పూర్ణ లత మాట్లాడుతూ బ్రెయిన్ డెవలప్మెంట్ గురించి పుట్టుకతో వచ్చే వ్యాధులను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐ,సి,డి,ఎస్, సూపర్వైజర్లు మంజుల, రమాదేవి, "నవ చేతన" గురించి పిల్లలకు జరిగే అభివృద్ధి దశలను వారికి వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు

### విజయోత్సవ సభ సక్సెస్‌కు

# జన సైనికులు పెద్ద ఎత్తున తరలి రావాలి

● ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



తిరుపతి, జూన్ 08,మనం న్యూస్: ఎన్నికల హామీల్లో మెజార్టీ హామీల్ని నెరవేర్చిన ఘనత ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి కి సమ ప్రాధాన్యత సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లు ఇస్తున్నారని ఆయన చెప్పారు. తన కార్యాలయంలో మంగళవారం జరిగే రెండేళ్ల విజయోత్సవ సభ సక్సెస్ పై జనసేన ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, శ్రీకాళహస్తి దేవస్థానం పాలకమండలి చైర్మన్ కొట్టే సాయిలు సమావేశం నిర్వహించారు. విజయోత్సవ సభ విజయవంతానికి ప్రతి డివిజన్ నుంచి జన సైనికులను తరలించాలని నాయకులను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆదేశించారు. సభ సక్సెస్ లో జనసేన కీలకంగా వ్యవహరించాలని ఆయన పార్టీ శ్రేణులకు సూచించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు స్వాగతం, వీడ్కోలు ఘనంగా పలికేందుకు పార్టీ శ్రేణులు పెద్దఎత్తున సభా ప్రాంగణానికి తరలి రావాలవని ఆయన కోరారు. అనంతరం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మీడియాతో మాట్లాడారు. సీఎం చంద్రబాబు నాయుడు తోపాటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ , యువ నాయకులు లోకేష్ తో పాటు రాయలసీమలోని ఎన్డీఏ కూటమి ప్రజాప్రతినిధులంతా పాల్గొననున్నారని ఆయన తెలిపారు.ఉమ్మడి మ్యానిఫెస్టో లో ప్రకటించిన సూపర్ సిక్స్ ను పూర్తిస్థాయిలో అమలు చేసిన ఘనత ఎన్డీఏ కూటమి ప్రభుత్వానిదనీ ఆయన చెప్పారు. పది లక్షల కోట్ల అప్పు రాష్ట్రంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మోపి వెళ్లిందని ఆయన విమర్శించారు. ఉపాధి కల్పనలో భాగంగా 16, 346 మందితో మెగా డీఎస్సీ నిర్వహించి పారదర్శకంగా టీచర్ పోస్టులు భర్తీ ప్రభుత్వం చేసిందన్నారు. అలాగే బడి ఈడు పిల్లలందరికీ చదువు నేర్పించాలనే లక్ష్యంతో తల్లికి వందనం పథకం కింద ఎంత మంది పిల్లలు ఉంటే అంతందికి ఏడాదికి 15వేలు అందిస్తున్నామని ఆయన తెలిపారు. అలాగే దీపం పథకం 2.0 కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నదని ఆయన చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన ఘనత తమ ప్రభుత్వానిదనీ ఆయన వివరించారు. రైతులకు అన్నదాత సుఖీభవ కింద సంవత్సరానికి 20వేలు అందిస్తున్నదని ఆయన తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఒకే రోజు రాష్ట్రవ్యాప్తంగా 13,326 పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించి 4,500 కోట్ల విలువైన ఉపాధి హామీ పనులకు ఆమోదముద్ర వేయించి గిన్నీస్ వరల్డ్ రికార్డ్ సాధించారని ఆయన తెలిపారు. అలాగే ఉపాధి హామీ పథకం కింద మినీ గోకులాల నిర్మాణం, ఎర్రచందనం అక్రమ రవాణా అరికట్టేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు పచ్చదనం పెంపుకు పవన్ కల్యాణ్ చేస్తున్న కృషి అభినందనీయం అని ఆయన అన్నారు. మూడు రాజధానుల పేరుతో రాజధాని లేకుండా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమరావతి నిర్మాణాన్ని వేగవంతం చేసిందని ఆయన చెప్పారు. అలాగే రాష్ట్రానికి జీవనాడైన పోలవరాన్ని ప్రభుత్వం పరుగులు పెట్టిస్తున్నదని ఆయన తెలిపారు. రాష్ట్ర పునర్ విభజన చట్టంలో పొందుపరిచిన రైల్వే ప్రత్యేక డివిజన్ ను సాధించిన ఘనత ఎన్డీఏ కూటమి ప్రభుత్వంకే దక్కిందన్నారు. అలాగే మంగళవారం జరిగే విజయోత్సవ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 ఏళ్ల పాలనలో దేశాభివృద్ధికి అమలు చేసిన పథకాలను ప్రజలకు వివరిస్తామని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో జనసేన క్లస్టర్ ఇన్చార్జులు, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# రెండేళ్లలో అభివృద్ధి....సంక్షేమం... ప్రజా పాలన

● ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్ ( నాని)

● అనుపల్లి లో రూ 41 లక్షల అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం.





రామచంద్రాపురం: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో అభివృద్ధి... సంక్షేమం.... ప్రజాపాలనతో ప్రజల మన్ననలు పొందిన మంచి ప్రభుత్వమని ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్ ( నాని) అన్నారు. సోమవారం మండలంలోని అనుపల్లె పంచాయతీలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ నియోజకవర్గం ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తున్నానని పేర్కొన్నారు. అనుపల్లి గ్రామంలోని ప్రధాన రహదారిలో సుమారు 28 లక్షల రూపాయలతో నూతన సీసీ రోడ్డు, గోకులాపురం గ్రామంలో 13 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన పాఠశాల భవనంను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు.... చేతల ప్రభుత్వం అని మరో సారి నిరూపించుకుందని తెలిపారు. అనుపల్లి టిడిపి యూనిట్ కో.. ఇంచార్జ్ బండి విజయ్ కుమార్ రెడ్డి, విజయలక్ష్మి దంపతుల కుమారుడు బండి త్రియాంష్ రెడ్డి మొదట జన్మదిన వేడుకలలో ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొని "భారీ కేక్ కటింగ్" చేసి, చిన్నారి బండి త్రియాంష్ రెడ్డికి ఆశీర్వాదాలు అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎమ్ ఎస్ ఎం ఈ డైరెక్టర్ ఎన్ చిన్నబాబు, టిడిపి అధ్యక్షులు మేకల తిరుమల్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చేకూరు జనార్దన్ చౌదరి, మాజీ ఎంపీపీలు డి. బిందు మాధవి, టి కేశవుల నాయుడు, ఎంపీడీవో బి పులి రాంసింగ్, మండల విద్యాశాఖ అధికారులు వి మార్కండేయ నాయుడు, జయవేలు, డిప్యూటీ ఎంపీడీవో తేజోవతి, డిప్యూటీ తహశీల్దార్ అన్వర్ భాష, స్థానిక టిడిపి నాయకులు ఆకా దేవరాజులు, గుర్రం దేవరాజుల రెడ్డి, పంతల వెంకటేష్ నాయుడు, చిట్టిబాబు, యారం జోహార్ రాయల్, మధుసూదన్ రెడ్డి, నరసింహారెడ్డి, ప్రకాష్, వెంకటేష్ రెడ్డి, గుణసుందరి, బి రమణారెడ్డి, జగదీష్ రాయల్, బీగాల అరుణ, సంజీవ హరి, జనార్ధన్ నాయుడు నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పిల్లలకు పోషణాత్మక సంరక్షణ పద్ధతులు పాటించాలి !

● పిల్లల్లో బ్రెయిన్ డెవలప్మెంట్ కు ఏఐ ఎనేబుల్ యొక్క ముఖ్య ఉద్దేశం-!

● డాక్టర్ ప్రియాంక సి .డి. పి .ఓ .నిర్మల

**పూతలపట్టు జూన్ , 8 మనం న్యూస్**







పిల్లలకు పోషణాత్మక సంరక్షణ పద్ధతులు పాటించాలని పిల్లల్లో బ్రెయిన్ డెవలప్మెంట్ కు ఏఐ ఎనేబుల్ యొక్క ముఖ్య ఉద్దేశమని పూతలపట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్, ప్రియాంక ఐరాల ఐ ,సి, డి ,ఎస్, ప్రాజెక్ట్ ఆఫీసర్ సిడిపిఓ నిర్మల పేర్కొన్నారు. "నవచేతన" కార్యక్రమంలో భాగంగా ఐరాల ప్రాజెక్టు అధికారిని సి,డి,పి,ఓ ,నిర్మల ఆధ్వర్యంలో ఆఖరి రోజు అయిన సోమవారం పూతలపట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమావేశ మందిరంలో అంగన్వాడి కార్యకర్తలకు ట్రైనింగ్

"నవచేతన " గురించి ఈ .సి .డి . మేధస్సును అంచనా వేయడానికి ఉపయోగపడుతుందని వాళ్ళు కొనియాడారు .ఈ సందర్భంగా ఏ ఐ, ట్రైనింగ్ పై సి.డి.పి.ఓ. నిర్మల మాట్లాడుతూ నవచేతన వేదిక ద్వారా అంగన్వాడీ కార్యకర్తల శిక్షణలో నైపుణ్యాలు ,సూక్ష్మ చలన ,నైపుణ్యతలో భాషాభివృద్ధి, జ్ఞాన వికాసం ,పిల్లల్లో స్థూల చలన ,సామాజిక భావిద్వేద, అభివృద్ధిపై శిక్షణ ఇచ్చారు అదేవిధంగా వ్యవస్థీకరణ ,పరిశీలన జ్ఞాన వికాసం, పై ఏఐ పోషణాత్మక సంరక్షణ పద్ధతులు ముఖ్య ఉద్దేశం అన్నారు ఐదు ప్రధాన అభివృద్ధి రంగాలకు వ్యవస్థీకృతంగా పరిశీలించగలరన్నారు .డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ పిల్లల్లో బ్రెయిన్ డెవలప్మెంట్ 1000రోజుల సంరక్షణ పటిజం గురించి వివరించారు. అపోలో హాస్పిటల్ పీడియారిటీషన్ డాక్టర్ రాజేంద్ర మాట్లాడుతూ పిల్లల యొక్క వైల్డ్ స్టోన్స్ పిల్లల అభివృద్ధి అంచనాల గురించి వివరించారు కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్. సూపర్వైజర్ భారతి అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు

## రెండు సంవత్సరాల విజయోస్తువ సభ



కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన విజయోత్సవ సభకు తిరుపతి నగరంలోని ఒక్కొక్క వార్డు నుండి సుమారు 300 మంది కార్యకర్తలకు ఏమాత్రం తగ్గకుండా జన సమీకరణ చేయాలని నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ నేతలకు పిలుపునిచ్చారు.సోమవారం తిరుపతి కో-పరేటివ్ టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పులిగోరు మురళీ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మూడవ క్లస్టర్ లోని వార్డు అధ్యక్షులు,కో యూనిట్ ఇన్చార్జిలు,కమిటీ నాయకులతో సుగుణమ్మ పులిగోరు నాగరత్నమ్మ నిలయంలో సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తిరుపతి నగరంలోని 50 డివిజన్ల పరిధిలో ఒక్కొక్క డివిజన్ నుంచి 300 కు ఏ మాత్రం పార్టీ కార్యకర్తలు తగ్గకుండా రెండేళ్ల పాలన సక్సెస్ సభకు తీసుకురావాలని చెప్పారు. డివిజన్ వారీగా సభాస్థలికి జనాలను తరలించేందుకు ఏర్పాటు చేయాలని స్థానిక నేతలతో అన్నారు.పులిగోరు మురళీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రములో రెండేళ్ల పాలనలో ఇచ్చిన హామీలు అన్నిటిని నెరవేర్చి, ప్రజా ప్రభుత్వంగా ప్రజలు ఆశీర్వదించారని అన్నారు. మేనిఫెస్టోలో చెప్పిన విధంగా హామీలన్నిటిని నెరవేర్చడం జరిగిందని,రాబోయే మూడేళ్ల కాలంలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెంది దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా ముఖ్యమంత్రి చంద్రబాబు,యువ నాయకులు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ల నేతృత్వంలో రాష్ట్రం తయారు కాబోతుందని పులిగోరు మురళి కృష్ణారెడ్డి చెప్పారు. ఈ సమావేశంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కంకణాల రజనీకాంత్ నాయుడు,పార్టీ నాయకులు హేమంత్ కుమార్ యాదవ్,దొడ్డారెడ్డి రామకృష్ణారెడ్డి,భరణి యాదవ్,రామదాసు ముని రామయ్య,ఆరో వార్డు అధ్యక్షులు గంజి సుధాకర్ రెడ్డి,యూనిట్ ఇంచార్జ్ ఎస్ వి ఎం వెంకటేష్,11వ డివిజన్ ఇంచార్జ్ పవన్ శరత్ చౌదరి, 11, 27, 32 డివిజన్ల టీడీపీ అధ్యక్షులు భాస్కర్,దేవా చారి,నాగ ప్రతాప్ మునిరాజా,మునిశేఖర్ రాయల్,నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబుగారు.. మామిడి రైతుల గోడు పట్టదా..!

(మొదటి పేజీ తరువాయి)

వేస్తున్న రైతులు గిట్టుబాటు ధర లేక అల్లాడిపోతున్నారు.చివరికి పంట చేతికి వచ్చే సమయానికి మార్కెట్లో తోతాపురి మామిడికాయల కేజీ ధర కేవలం 4 రూపాయలు పలకడంతో రైతులుగుండెపగులుతుంది.మామిడి పండించిన రైతు పక్వానికి వచ్చిన మామిడికాయలను కోసి ఒక ట్రాక్టర్ ట్రక్కునిండా 4 టన్నుల మామిడి కాయలు అమ్మితే 20 వేల రూపాయలు వస్తుంది అందులో కూలీల ఖర్చు 4,500వేలు రూపాయలు ట్రాక్టర్ బాడుగ దూరాన్ని బట్టి 5500 వేల రూపాయలు రైతుకి చివరికి చేతికి వచ్చేది కేవలం 6000 వేల రూపాయలు మాత్రమే,ఇలా గిట్టుబాటు ధరలు లేకపోవడంతో కొంతమంది రైతులు మామిడి చెట్లను కొట్టివేస్తున్నారు అన్ని వస్తువులకు రేట్లు పెరుగుతున్నాయా గాని రైతు పండించిన పంటకు ఏమాత్రంగిట్టుబాటు ధరపేరగక పోవడంతో నష్టం పోతున్నారు. రైతులు ఒకపక్క నష్టమని తెలిసిన మళ్లీ మామిడి తోటకు వెళుతున్న అలాంటి రైతులకు సెల్యూట్ ఏడాది పొడవునా కష్టపడి పండించిన పంటకు అమ్ముకోలేక గిట్ట బాటు ధర లేక రోడ్డు పక్కనే తన చేతులార మామిడికాయలను పడవేసి వెళ్ళిపోతున్నాడు.ఆవేదన మాటల్లో చెప్పలేనిది రైతులు రాత్రనక, పగలనకా ,ఊరకనక, ముళ్ళునక నిద్రలేక ఆరుగాలం కష్టపడి సంవత్సరం వరకు మామిడి పంట చేతికొచ్చే సమయానికి మార్కెట్లో కేజీ ధర 4 రూపాయలు పలకడంతో రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. దీనికి తోడు మామిడి గుజ్జుపరిశ్రమలు సిండికేట్ అవ్వడమే ప్రధాన కారణం ఇది ఇలా ఉండగా రాష్ట్రం మొత్తం మీద ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనే మామిడి గుజ్జు పరిశ్రమలు అధికంగా ఉన్నాయి. ఒక్క పూతల పట్టు లోనే సుమారు 6 గుజ్జు పరిశ్రమలు మామిడి మార్కెటింగ్ యార్డ్ 10 మామిడి మండిలు ఉన్నాయి.చిత్తూరు బంగారుపాళ్యం,తవణంపల్లి యాదమరి,చిత్తూర్ రూరల్, జీడీ నెల్లూరు ,కార్వేటినగరం ,మండలాల్లో మామిడి పరిశ్రమలో అధికంగా ఉన్నాయి .

## కరుణించి కాపాడు తల్లి!



సోమల జూన్ 8 మనం న్యూస్ ఏడాది పొడవునా మమ్మలను కరుణించి కాపాడు తల్లి అంటూ ఆవుల పల్లె పంచాయతీ ప్రజలు గంగమ్మ తల్లిని వేడుకున్నారు. పంచాయతీ కేంద్రమైన ఆవుల పల్లెలో శ్రీ నీల భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం ముందు భాగంలో వెలసిన నడివీధి గంగమ్మ జాతరను ఆదివారం నుంచి ఘనంగా నిర్వహించారు. ఆదివారం రాత్రి అమ్మవారి శిరస్సుకు సాంప్రదాయ పూజలు నిర్వహించి ఊరేగింపుగా తీసుకు వచ్చి ఆలయంలో ప్రతిష్టించారు. మొదటి పూజలు చేసి మహా మంగళహారతి సమర్పించారు. తదుపరి గ్రామాల వారీగా దీపాలు మోసి పొంగళ్ళు పెట్టారు. సోమవారం వేకువజాము నుంచి మొక్కుబడి కలిగిన గ్రామస్తులు అమ్మవారికి జంతువులను సమర్పించారు. ఈ సందర్భంగా ఆసాధులు అమ్మవారి జీవిత చరిత్ర కథ రూపంలో వినిపించారు. రాత్రి వరకు ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చి అమ్మవారికి టెంకాయలు కొట్టి కర్పూర హారతులు సమర్పించారు. తమ కుటుంబాలు ఏడాది పాటు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ ప్రార్థనలు చేశారు. ఆలయం వద్ద పలువురు అన్నదానం చేశారు. ప్రసాద వితరణలు చేశారు. అర్చకులు అమ్మవారి పవిత్ర పూలు మరియు కుంకుమ పంపిణీ చేశారు. రాత్రికి శిరస్సు ఊరేగింపు చేసి సమీపంలోని గార్గేయ నది లో జలాభిషేకం చేసి జాతర ముగించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బళ్లారి డ్రమ్ముల వాయిద్యాలు సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామీణ నృత్యాలు ప్రజలను ఎంతో ఆకట్టుకున్నాయి. జాతర సమయంలో ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

## మలేరియా నివారణకు పరిశుభ్రత ఒక్కటే మార్గం!

● సి,హెచ్,ఓ లక్ష్మీనారాయణ



పూతలపట్టు జూన్ 8 మనం న్యూస్:మ లేరియాను నిర్మూలించాలంటే పరిశుభ్రత ఒక్కటే మార్గమని ఇంటి వద్ద నీటి నిల్వ లేకుండా చేయాలని తద్వారా దోమలు వ్యాపించి మలేరియాకు కారణమవుతుందని పూతలపట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.పూతలపట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సోమవారం పోలవరం లో జరుగుతున్న ఫ్యామిలీ డాక్టర్ పోగ్రామ్ కు హాజరై ప్రజలకు జూన్ నెలలో జరుగు మలేరియా వ్యతిరేక మాత్సవాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంటి చుట్టు పక్కల మీ ఇంటి లోపల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కూలర్లు ,పూల కుండీలల్లో ,నీరు నిల్వ ఉండకుండ సుడాలని తెలిపారు. ఇంటి పరిసరాలల్లో మురికి నీరు నిల్వ ఉంటే దోమలు వృద్ధి సేందుతాయని వాటి ద్వార మలేరియా వ్యాపిస్తుందని తెలిపారు. నీటి నిల్వలు లేకుండ చూసుకోవాలని తెలిపారు. మురికి నీరు నిల్వ ఉన్నచో అనాఫిలిస్ దోమలు వృద్ధి సేందుతాయని వాటి ద్వారానే మలేరియా వ్యాప్తి చెందుతుందని తెలిపారు. అందువల్ల ప్రజలు మురికి నీరు నిల్వ లేకుండ చూడాలని తెలిపారు. ప్రతి శుక్రవారం వారం డ్రై డే గ పాటించాలని తెలిపారు .రాత్రి సమయం లో దోమ తెరలు వాడాలని కిటికీ లకు మెస్ లు బిగించాలని వేపాకు పొగ వేసుకోవాలని వీటి ద్వారా దోమలను నివారించవచ్చునని తద్వారా దోమలు పుట్టకుండా ,దోమ కుట్టకుండా, నివారించవచ్చు అన్నారు.ఈ కార్యక్రమం లో ఎం, ఎల్ ,హెచ్ ,పి, లక్ష్మి, ఆరోగ్య కార్యకర్త శిల్ప, ఆశ కార్యకర్తలు తేజోవతి ,సుబ్బమ్మ, 104 సిబ్బంది పాల్గొన్నారు.

## కాణిపాకం ఆస్థాన మండపంలో యోగాంధ్ర ప్రదర్శన!




పూతలపట్టు జూన్ ,8 మనం న్యూస్ : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం ఆస్థాన మండపంలో యోగాంధ్ర ప్రదర్శన జరిగిందని ఆలయ,ఈవో పెంచల కిషోర్ తెలిపారు . ఇందు లో భాగంగా ఈ, వో, మాట్లాడుతూ జూన్ 7వ తేదీ నుంచి 21వ తేదీ వరకు యోగాం ధ్రప్రదర్శన జరుగుతుందన్నారు అదేవిధంగా అన్ని దేవాలయాల్లో కూడా యోగ ప్రదర్శన జరుగుతాయని ఆయన తెలియజేశారు. ప్రతిరోజూ ఉదయం 6 గంటలకు ఆస్థాన మండపం వద్దకు రావాలని సూచించారు. సుమారు రోజుకి 2 వేల మంది యోగ చేయడం కొరకు వస్తున్నట్లు ఆయన తెలిపారు. జూన్ 21న, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ ఆదేశం మేరకు ప్రత్యేక యోగా ప్రదర్శన అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

## విద్యుత్ సమస్యలకు త్వరితగతిన పరిష్కారం*

● ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్ లోతేటి



తిరుపతి, జూన్ 8: ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలోని విద్యుత్ వినియోగదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తున్నామని ఆ సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి' కార్యక్రమానికి 60 వినతులు అందినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమం ద్వారా పలువురు వినియోగదారులు విద్యుత్ సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసమే ఏర్పాటు చేసిన 'డయల్ యువర్ సిఎండి' కార్యక్రమం ద్వారా నమోదయ్యే సమస్యల్ని త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు, సిబ్బంది కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్లు: 1912 లేదా 1800 425 155333కు కాల్ చేయడం లేదా వాట్సాప్ నంబరు: 91333 31912కు చాట్ చేయడం, ఏపీఎస్పీడీసీఎల్ చాట్ బోట్ ద్వారా విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ & ఐటి) పి. అయూబ్ ఖాన్, డైరెక్టర్ (టెక్నికల్ & హెచ్ఆర్ డి) కే. గురవయ్య, డైరెక్టర్/ ఫైనాన్స్ (ఎఫ్ఏసి) కె. రామమోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు కె. ఆదిశేషయ్య, జె. రమణా దేవి, ఆర్. పద్మ, ఎం. మురళి కుమార్, ఎన్. శోభా వాలెంటీనా, ఎం. ఉమాపతి, సిహెచ్ రామచంద్ర రావు, ఎస్. రమణ, జనరల్ మేనేజర్లు సురేంద్ర రావు, చక్రపాణి, జగదీష్, లత, తదితరులు .x

## నగరపాలక సంస్థకు 31 వినతులు

● ఇంచార్జి కమిషనర్ శారదా దేవి.



నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 31 వినతులు వచ్చాయని కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయంకు నేరుగా వచ్చి 21 మంది వినతులు సమర్పించగా, 10 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా రాయల్ నగర్ లోని మా ఇంటి వద్ద ఉన్న చెట్టు వలన ఇబ్బంది గా ఉంది పరిష్కరిష్కరించాలని, వరదరాజ నగర్ లోని విశ్వం స్కూల్ ఉన్న రోడ్డు సగం నిర్మాణం చేసి ఆపారు పూర్తి చేయాలని, సంజయ్ గాంధీ కాలనీ లో స్థలం ఆక్రమించి కాంటీన్, కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేస్తున్నారు తగు చర్యలు తీసుకోవాలని, జూ పార్క్ రోడ్డు నందు తొలగించిన తోపుడు బండ్లు ఇప్పించాలని, టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, లక్ష్మీపురం కూడలి వద్దు రోడ్డు సమస్య పరిష్కరించాలని, రైతు బజార్, సుందరయ్య నగర్ దోభి కాలనీ, మధురనగర్ అక్కగార్ల గుడి వద్ద భూగర్భ డ్రైనేజి సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, సెక్రటరీ శ్రీవిద్య, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, తదితరులు ఉన్నారు.

## మొగిలేశ్వర స్వామి ఆలయంలో సర్ప దోష నివారణ పూజలు



బంగారుపాళ్యం జూన్ 8 మనం న్యూస్. శ్రీ మొగిలేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఉదయం 7:3ర్య0 నుండి 9 గంటల వరకు ఆలయంలో సర్ప దోష నివారణ పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి మునిరాజు. ఆలయ ధర్మకర్త ఎం. బి. విజయకుమార్ నాయన వారు సోమవారం తెలిపారు. ఆలయ సాంప్రదాయపకరం ఆలయ అర్చకులు గంగాధరం గురుకుల. రెడ్డప్ప గురుకుల. అష్టోత్తర గురుకుల. సోమేశ్వర గురుకుల. ఆలయం శుభ్రపరిచి ఆలయానికి మండలంలోని మొగిలి. మొగిలి వారి పల్లి. బలిజిపల్లి. టేకుమంద. బంగారుపాళ్యం. ఇందిరమ్మ కాలనీ. జిల్లాలోని పలమనేరు. చిత్తూరు. బైరెడ్డిపల్లి. కుప్పం. జిల్లా గార్జిల్లా అన్నమయ్య జిల్లా. బాలాజీ జిల్లా. రాష్ట్రముగా రాష్ట్రం తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల నుండి. సోమవారం కాడముతో ముగిలేశ్వర స్వామి ఆలయంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సర్ప దోష నివారణ పూజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఆలయానికి తరలివచ్చిన భక్తులకు ఆలయ సిబ్బంది. ఆలయ ఇన్స్పెక్టర్ శరవణ. మధు. బాలాజీ. భక్తులకు అన్ని వసూలు ఏర్పాటు చేశారు. ఆలయం తరలివచ్చిన భక్తులకు ఆలయ సిబ్బంది ఆధ్వర్యంలో మహిళా భక్తులకు పసుపు కుంకుమ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు

## వీధి వ్యాపారులకు అండగా ఉంటాం జె. బి శ్రీనివాస్



పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతి కి నిత్యం వేలాదిమంది యాత్రికులు వస్తుంటారు.నగరం లోని ఎన్నో కుటుంబాలు యాత్రికులను నమ్ముకుని చిన్న.. చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవిస్తున్నారు అలాంటి వారందరికీ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు జె బి శ్రీనివాస్ పత్రికా ప్రకటనలో తెలిపారు..వ్యాపారులకు కూడా తిరుపతి పవిత్రతను, శుభ్రతను, కాపాడాల్సిన బాధ్యత ఉందన్నారు .ఇటీవల జూ పార్క్ రోడ్ లో పర్యావరణానికి మరియు వన్యప్రాణులకు ప్రమాదంకరంగాను..ఆశాంఘిక కార్యకలాపాలకు అడ్డా గా మారిన ఐదు తాత్కాలిక టిఫిన్ బండ్లను టిటిడి విజిలెన్స్ మరియు ఫారెస్ట్,పోలీస్ అధికారులు కలిసి తొలగించడం జరిగిందని.. దీని వెనుక కూటమి నేతలు ఉన్నారని వైసిపి పేటీఎం బ్యాచ్ తప్పుడు ప్రచారం చేశారన్నారు. కానీ వారి ప్రచరాలను జనం పట్టించుకోలేదని తెలిపారు .నిజంగా అక్కడివారికి ఉపాధి కావాలంటే మరోచోట అవకాశం కల్పిస్తామని. రాజకీయాలు చేయాలని చూస్తే మాత్రం సహించేది లేదన్నారు. అభినయ రెడ్డి అలియాస్ చిన్న గంజాయి రెడ్డి తిరుపతిలో నిత్యం ఏదో ఒక సాకుతో గందరగోళం సృష్టించి జనం దృష్టి ఆకర్షించాలని నానా తంటాలు పడుతున్నాడని.. గుర్తింపు కొరకు ఆ పిల్లోడు చేసే చిల్లర పనులను అతని చుట్టూ ఉన్నవాళ్లే అసహ్యాంచుకుంటున్నారన్నారు

## తిరుపతి లో నేడు జరగాల్సిన

● 2 ఏళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం"కార్యక్రమం 12నకు వాయిదా

తిరుపతి జూన్8 మనం న్యూస్:కూటమి నాయకులు,కార్యకర్తలు ప్రజలకుతలిజేస్తున్నాము.,మంగళవారంజరగాల్సిన భహిరంగ సభ శుక్రవారం కివాయిదాపండింది.వైజాగ్ స్టీల్ ప్లాంట్ నందు జరిగిన అగ్నిప్రమాద సంఘటన దురదృష్టకరం.ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలియజేస్తూ,వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను.ఈ కారణంగా మంగళవారం జరగబోయే "2 ఏళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం" కార్యక్రమం 12వతేది శుక్రవారం వాయిదా వేస్తున్నట్లు తెలియజేస్తున్నాను.కావున ఎన్డీఏ కూటమి నాయకులు,కార్యకర్తలు ఈ విషయాన్ని గమనించవలసినది కోరుతూ తుడా చైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్, తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి,డాలర్స్ దివాకర్ రెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు.

## ఘనంగా మండల యువత అధ్యక్షుడు గజేంద్ర అభిమానుల మధ్య జన్మదిన వేడుకలు.



బంగారుపాళ్యం జూన్ 8.మనం న్యూస్: చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండలం లో మండల యువత అధ్యక్షుడు మొగిలి గజేంద్ర జన్మదిన వేడుకలు బంగారుపాళ్యం ఊటీ టీ హౌస్ నందు మండలంలోని యువత అభిమానుల మధ్య సోమవారం సాయంత్రం 7:30 గంటలకు బారీ కేక్ కట్ చేసి గజేంద్ర కు దుశ్శాలవతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ మీడియా సంయుక్త కార్యదర్శి కిషోర్ కుమార్ రెడ్డి, మాజీ జిల్లా యువత ఉపాధ్యక్షులు కొత్తపల్లి మహేంద్ర, మండల విప్ హేమచంద్ర, తగ్గువారిపల్లి జగదీష్, కార్తీక్, లిఖిత్, శరత్, దీక్షిత్, జెస్సు, మొగిలి చరణ్, గిరీష్, మోహన్, గగన్ తదితరులు పాల్గొన్నారు.




## పిల్లలే మన సంపద...!: సూపర్వైజర్ భారతి

● ఆరోగ్యకరమైన దేశ నిర్మాణానికి బలమైన పునాది పిల్లలే...!సూపర్వైజర్ నాగమణి

చిన్నగొట్టిగల్లు జూన్ 8మనం న్యూస్ :పిల్లలే మనకు గొప్ప సంపద అని చిన్నగొట్టిగల్లు మండల ఐ.సి.డి.ఎస్ సూపర్వైజర్ భారతి అన్నారు.సోమవారం సూపర్వైజర్ భారతి ఆధ్వర్యంలో భాకారాపేటలో నవ చేతన బాల్యారంభ అభివృద్ధి, స్క్రినింగ్ లు వంటి వాటి పై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ భారతి మాట్లాడుతూ

గర్భధారణ నుండి రెండేళ్ల వయస్సు వరకు ఉండే తొలి వెయ్యి రోజులు,చిన్నారి జీవితంలో అత్యంత కీలకమైన కాలమని పేర్కొన్నారు. ఈ సమయంలో పిల్లల మెదడు అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని, ప్రతి సెకనుకు దాదాపు 10 లక్షల న్యూరల్ కనెక్షన్లు ఏర్పడతాయని తెలిపారు. పిల్లల మెదడు అభివృద్ధిలో 80 శాతం మూడు సంవత్సరాల వయస్సులోపు, 90 శాతం ఆరు సంవత్సరాల వయస్సులోపు పూర్తవుతుందని తెలిపారు.ప్రారంభ దశలో అందే పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ, స్పందనాత్మక సంరక్షణ, ప్రారంభ అభ్యసన అవకాశాలు, భద్రత మరియు ప్రేరణ పిల్లల భవిష్యత్తు విద్య, ఆరోగ్యం, ఉత్పాదకత మరియు శ్రేయస్సుపై గణనీయమైన ప్రభావం చూపుతాయన్నారు .ఎర్రవారిపాలెం ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమణి మాట్లాడుతూ బాలల అభివృద్ధిలో ఆలస్యాలను ముందుగానే గుర్తించి సకాలంలో జోక్యాలు చేపట్టేందుకు స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ, వైద్య మరియు ఆరోగ్య శాఖల సమన్వయంతో "నవచేతన" అనే మొబైల్ ఆధారిత అభివృద్ధి స్క్రీనింగ్ సాధనాన్ని ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సాధనం 0 నుండి 6 సంవత్సరాల వయస్సు గల పిల్లల అభివృద్ధిని అంచనా వేయడానికి ఉపయోగపడుతుందని తెలిపారు .నవచేతన వేదిక ద్వారా అంగన్వాడీ కార్యకర్తలు పిల్లలలో స్థూల చలన నైపుణ్యాలు, సూక్ష్మ చలన నైపుణ్యాలు, భాషా అభివృద్ధి, జ్ఞాన వికాసం మరియు సామాజిక-భావోద్వేగ అభివృద్ధి వంటి ఐదు ప్రధాన అభివృద్ధి రంగాలను వ్యవస్థీకృతంగా పరిశీలించగలరని తెలిపారు. దీని ద్వారా అదనపు మద్దతు లేదా ముందస్తు జోక్య సేవలు అవసరమయ్యే పిల్లలను త్వరగా గుర్తించవచ్చునన్నారు. కుటుంబ స్థాయిలో పోషణాత్మక సంరక్షణ పద్ధతులను బలోపేతం చేయడం వంటి అంశాలపై ప్రత్యేక అవగాహన కల్పించారు..పిల్లలకు పోషణాత్మక సంరక్షణ మరియు తల్లిదండ్రుల సాధికారతలో పెట్టుబడి పెట్టడం ద్వారా ఆరోగ్యవంతంగా అభివృద్ధి చెందిన దేశ నిర్మాణానికి బలమైన పునాదిగా మారుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు నస్రీన్, ప్రవళిక అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## కలికిరి మండల గ్రామాల్లో జాతర్ల సందడి.





కలికిరి జూన్ 8 మనం న్యూస్ :కలికిరి మండలం గుట్టపాళెం గ్రామదేవత పాలేటమ్మ, గుండ్లూరు గ్రామ దేవత మూలస్థానమ్మ జాతర లు ఆదివారం, సోమవారం రెండు రోజుల పాటు వైభవంగా జరిగాయి. గుండ్లూరు గ్రామ దేవత మూలస్థానమ్మ ఆలయాన్ని విద్యుత్ దీపాలంకరణతో శోభాయమానం గా అలంకరించారు. వేదపండితులు అమ్మ వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి అమ్మ వారికి విశేష పూజలు నిర్వహించారు. చుట్టు పక్క గ్రామాల ప్రజలు సిల్లు, దీలు, బాణాలతో ఆలయానికి చేరుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆదివారం రాత్రి చాందిని బండ్లు ప్రత్యేక ఆకర్షణ గా నిలిచాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గుట్టపాళెం గ్రామదేవత పాలేటమ్మ జాతర ఆది వారం, సోమవారం, అంగరంగ వైభవంగా జరిగింది. వేదపండితులు అమ్మ వారికి ధూప దీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టు పక్కల గ్రామాల ప్రజలు వేలాదిగా జాతరలో పాల్గొని సిల్లు, దీలు బాణాల తో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ జాతరల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కలికిరి సీఐ అనీల్ కుమార్, ఇద్దరు ఎస్.ఐ లు, 12 మంది హెడ్ కానిస్టేబుళ్లు, 21 మంది కానిస్టేబుళ్లు, 4మహిళా పోలీసులు, 10 మంది హోంగార్డులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు పెంచి గ్రాజ్వేటి కూడా ఇవ్వాలి

● పిల్లలకు ఇచ్చే మెనూ చార్జీలను పెంచాలి




మహిళా కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మరచిన కూటమి ప్రభుత్వం. ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య మధ్యాహ్నం భోజనం పథకం జిల్లా కార్యదర్శి రమాదేవి డిమాండ్ ఈరోజు చిత్తూరు కలెక్టర్ కార్యాలయం దగ్గర మధ్యాహ్నం భోజనం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆ యూనియన్ జిల్లా నాయకులు సుమతి రాజేశ్వరి అధ్యక్షతన ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య. ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు నాగరాజు జిల్లా అధ్యక్షులు గోపీనాథ్ మధ్యాహ్న పథకం జిల్లా కార్యదర్శి రమాదేవి పాల్గొని మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా మధ్యాహ్నం భోజనం పథకం లో స్కూలు పిల్లలకు వంట చేస్తూ పిల్లలు ఆకలి తీరుస్తున్నాము. బిల్లులు వచ్చినా రాకపోయినా నిరంతరం వంట చేసి పెడుతున్నాము. ప్రభుత్వాలు మారుతున్నాయి ప్రతిసారి ఎన్నికల్లో మహిళా కార్మికుల ఆదుకుంటాము మహిళల కోసమే పని చేస్తామని చెప్తూనే ఎప్పటికీ స్కూల్లో వంట చేసే కార్మికులకు కనీస వేతనం ఇవ్వడం లేదు. ఇప్పటికీ మూడు వేల రూపాయలకే పని చేస్తున్నాము. ఈరోజు నిత్యవసర సరుకులు రోజురోజుకూ ధరలు పెరుగుతున్నప్పటికీ స్కూల్ పిల్లలకి ఇచ్చేటువంటి మెనూ ఛార్జి పెంచడం లేదు. ఈరోజు మెనూ ప్రకారం స్కూల్ పిల్లలకు వంట చేసి పెట్టాలంటే కనీసం ఎలిమెంటరీ స్కూల్ పిల్లలకు 15 రూపాయలు హైస్కూల్ పిల్లలకి ₹20 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈరోజు గ్యాస్ స్కూల్లలో ధరలు పెరుగుతున్నందున గ్యాస్ కొనలేని పరిస్థితిలో ఉన్నాము. ప్రభుత్వ పాఠశాలకు ఇచ్చే గ్యాస్ సిలిండర్ లను ప్రభుత్వమే ఉచితంగా ఇవ్వాలి..ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే కార్మికులకు జీతాలు పెంచి గ్రాజువిటీ అమలు చేయాలని అన్ని రంగాల్లో పనిచేసే కార్మికులకు గ్రాజువిటీ అమలుపరిస్తే మధ్యాహ్న భోజనాలకు మాత్రం ఎందుకు గ్రాజుటీ వర్తించదు కావున మధ్యాహ్నం భోజన కార్మికులకు గ్రా డ్యూటీ వర్తింపచేయాలని డిమాండ్ చేశారు మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే చలో విజయవాడకు పిలుపు ఇవ్వడం జరుగుతుంది. అనంతరం కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య జిల్లా గౌరవ అధ్యక్షులు నాగరాజు జిల్లా అధ్యక్షులు గోపీనాథ్ మధ్యాహ్న భోజన పథకం జిల్లా కార్యదర్శి రమాదేవి ఎ ఐ టి యు సి జిల్లా నాయకులు విజయకుమార్ సుబ్రహ్మణ్యం మధ్యాహ్న భోజన పథకం జిల్లా నాయకులు సుమతి శైలజ సెల్వి మనీ మేఘాల రాజేశ్వరి రాజ్య లక్ష్మి వినోదు యేసయ్య పాల్గొన్న కార్మికులు





# గోమాతను రక్షిద్దాం అంటూ ర్యాలీ

తిరుపతి జూన్ 8 మనం న్యూస్ : గోవుల సంరక్షణకై గోమాతను రచిద్దామంటూ భారీగా ర్యాలీని గోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆదివారం స్థానిక దీవ్యారామంలో " కాపాడుదాం కాపాడుదాం భూమాతను కాపాడుదాం " రక్షిద్దాం రక్షిద్దాం గోమాతను రక్షిద్దాం " అనే నినాదాలతో గో సంరక్షిత ప్రేమికులు, అలాగే ఎన్.సి.సి విద్యార్థులు మరియు మహిళా కోలాట బృందం స్థానికులతో కలిసి భారీగా ర్యాలీని నిర్వహించి గోమాత యొక్క ప్రాముఖ్యతను విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గోవు హిందువుల యొక్క ఆరాధ్య దైవాలు నిలయమైన గోవును పూజించిన సకల దేవతలకు పూజించిన భాగ్యం కలుగుతుందని . అంతేకాకుండా గోమూత్రము గోమయము తో మానవులకు అన్ని విధాలా ఉపయోగపడేలా వాటి గొప్పతనం గురించి తెలియజేస్తూ



నేడు పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం వారు గోమయంతో గోమూత్రంతో అగరబత్తీలు లాగా అనేక రకాలుగా వాడుతూ ప్రజలకు అందజేస్తున్నారని తెలిపారు. అలాగే పంట పొలాలకు సేంద్రియ ఎరువులుగా గోమయంతో ఆర్గానిక్ పండ్లను కూరగాయలను పండిస్తున్నారని పల్లె ప్రాంతాలలో గోమయంతో గోబర్ గ్యాస్ ద్వారా వంటలకు ఉపయోగిస్తున్నారని ఇలా అనేక రకాలుగా గోవు వల్ల మానవులకు ఉపయోగాలను తెలియజేశారు . ఈ కార్యక్రమంలో మూగజీవలో ప్రేమికులు జగన్నాథం మరియు పతాంజలి యోగ బృందం అలాగే శ్వేత చంద్రమౌళి అభయ హస్త గోవింద సేవ మండలి వారు స్థానికులు పాల్గొన్నారు

# ఆర్టీసీ బస్సుల్లో చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు మహిళా నిందితుల అరెస్టు.

- రూ.3.5 లక్షల విలువైన 32 గ్రాముల డైమండ్ గోల్డ్ నెక్లెస్ స్వాధీనం.
- ప్రత్యేక పోలీసు బృందం చాకచక్యంతో కేసు త్వరితగతిన ఛేదన.
- నిందితులను న్యాయస్థానంలో హాజరుపరచి రిమాండ్‌కు తరలింపు.
- ఆర్టీసీ బస్సుల్లో చోరీలకు పాల్పడుతున్న ముఠాపై ప్రత్యేక నిఘా.




తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బారాయుడు, ఐపీఎస్.,గారి ఆదేశాల మేరకు పాకాల మండల పరిధిలో ఇటీవల కాలంలో ఆర్టీసీ బస్సులలో ప్రయాణికుల బ్యాగులు, హ్యాండ్ బ్యాగుల నుండి బంగారు ఆభరణాలు అపహరిస్తున్న ముఠాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో పాకాల పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు దర్యాప్తును పాకాల పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ టి. చిన్న గోవిందు గారి పర్యవేక్షణలో ఎస్ఐ శ్రీ తరుణ్, డబ్ల్యూఎస్ఐ శ్రీమతి నాగ మంజుల ఆధ్వర్యంలోని ప్రత్యేక బృందం చేపట్టింది. దర్యాప్తులో భాగంగా నిందితుల కదలికలను గుర్తించిన ప్రత్యేక బృందం 07-06-2026 తేదీన సాయంత్రం 6.00 గంటలకు శంఖంపల్లి ఫ్లైఓవర్ క్రింద ముగ్గురు మహిళా నిందితులను అదుపులోకి తీసుకొని అరెస్టు చేసింది. అరెస్టు చేయబడిన నిందితులు జి. దివ్య (31), బి. రాధిక (38), బి. మేరీ (33)గా గుర్తించబడ్డారు. వీరంతా చిత్తూరు జిల్లా పరిధికి చెందినవారని పోలీసులు తెలిపారు.

ిచారణలో నిందితులు తమ నేరాన్ని అంగీకరించడంతో, వారి వద్ద నుండి కేసుకు సంబంధించిన సుమారు 32 గ్రాముల బరువున్న డైమండ్ గోల్డ్ నెక్లెస్ చైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఆభరణం విలువ సుమారు రూ.3.5 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. అనంతరం నిందితులను న్యాయస్థానం ముందు హాజరుపరచగా, కోర్టు ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించారు. మహిళా ప్రయాణికులే లక్ష్యం ప్రాథమిక విచారణలో నిందితులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే మహిళలను లక్ష్యంగా చేసుకొని, రద్దీని ఆసరాగా తీసుకుని వారి బ్యాగుల్లోని విలువైన బంగారు ఆభరణాలను అపహరిస్తూ వచ్చినట్లు వెల్లడైంది. కేసును అత్యంత త్వరితగతిన ఛేదించి, నిందితులను అరెస్టు చేయడంతో పాటు దొంగిలించిన ఆభరణాన్ని రికవరీ చేసిన ఎస్ఐ శ్రీ తరుణ్, డబ్ల్యూఎస్ఐ శ్రీమతి నాగ మంజుల మరియు ప్రత్యేక పోలీసు బృందాన్ని తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బారాయుడు, ఐపీఎస్.,గారు అభినందించారు.

# తిరుపతి కార్పొరేట్ లీగ్ లో నేడు సెమి ఫైనల్ మ్యాచ్లు

- మొదటి సెమీస్ లో జివిఎస్సిఎస్ టీచర్స్ వర్సెస్ జేశాప్ జట్లు
- రెండవ సెమీస్ లో ఏపీ సిపిఎస్సిఎ, జెఎస్ఈఈ సొల్యూషన్స్
- సచివాలయం, ఎన్.ఎస్.యు జట్లు విజయం




తిరుపతి మే 8 మనం న్యూస్ : గత వారం రోజులుగా చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గొల్లవానిగుంట నందమూరి తారక రామారావు క్రీడా ప్రాంగణంలో ఎంతో ఉత్కంఠంగా సాగుతున్న తిరుపతి కార్పొరేట్ క్రికెట్ పోటీలలో ఏ ఫుల్ నుంచి జివిఎస్సిఎస్ టీచర్స్, ఏపీ సిపిఎస్సిఏ జట్లు, బి ఫూల్ నుంచి జేశాప్ జర్నలిస్టు, జెఎస్ఈఈ సొల్యూషన్స్ జట్లు సెమీఫైనల్స్ కు చేరుకున్నాయి. మంగళవారం ఉదయం 9 గంటలకు మొదటి సెమీఫైనల్స్ లో జివిఎస్సిఎస్ టీచర్స్ వర్సెస్ జేశాప్ జట్లు తెలపడునున్నాయి. అదే విధంగా మధ్యాహ్నం జరిగే సెమీఫైనల్స్ లో ఏపీ సిపిఎస్సిఎ, జెఎస్ఈఈ సొల్యూషన్స్ జట్లు తలపడతాయి. ఉదయం మధ్యాహ్నం గెలిచిన జట్లు బుధవారం జరిగే ఫైనల్స్ లో పోటీ పడతాయి.

### హోటల్స్ జట్టుపై సచివాలయం జట్టు విజయం

శ్రీ వేణుగోపాల్ నాయుడు మెమోరియల్ తిరుపతి కార్పొరేట్ లీగ్ పోటీలలో సోమవారం ఉదయం జరిగిన మ్యాచ్ లో సచివాలయం జట్టు, తిరుపతి హోటల్స్ జట్లు తలపడ్డాయి. టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగిన సచివాలయం జట్టు 18 ఓవర్లలో 122 పరుగులు చేసి ఆల్ అవుట్ అయింది. 123 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన తిరుపతి హోటల్స్ జట్టు చివరి వరకు పోరాడి నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 119 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీంతో సచివాలయం జట్టు 3 పరుగుల తేడాతో హోటల్స్ జట్టు పై ఘన విజయం సాధించింది. బ్యాటింగ్ లో 27 పరుగులు, బౌలింగ్ లో 4 వికెట్లు సాధించిన సాయి ప్రమోద్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కించుకున్నారు.

### బెన్ఫిషరీ మ్యాచ్ లో ఎన్.ఎస్. యు జట్టు విజయం

మధ్యాహ్నం జరిగిన బెన్ఫిషరీ మ్యాచ్ లో నేషనల్ సాంస్కృట్ యూనివర్సిటీ జట్టు జేశాప్ జట్టుపై విజయం సాధించింది. మొదట టాస్ గెలిచి బ్యాటింగ్ కు దిగిన ఎన్.ఎస్.యు జట్టు నిర్నిత 15 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 143 పరుగులు చేసింది. 144 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి తిరిగిన జేశాప్ 15 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 130 పరుగులు చేసింది. దీంతో నేషనల్ సాంస్కృట్ యూనివర్సిటీ జట్టు 13 పరుగుల తేడాతో విజయం సాధించింది. బౌలింగ్ లో 4 వికెట్లు, తీసుకొని బ్యాటింగ్ లో 33 పరుగులు చేసిన సంతోష్ మాజీ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కించుకున్నారు. ఈ అవార్డు కార్యక్రమానికి ఎన్.ఎస్.యు స్పోర్ట్స్ ఆఫీసర్ రవినాయుడు, సిడిసిఏ జాయింట్ సెక్రెటరీ కోలాహరి, ఫిజియో జ్యోతి ముఖ్య అతిథులుగా పాల్గొని మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందజేశారు.

# వీఆర్వో మరణానికి కారకులైన వారిపై చర్యలు చేపట్టాలి : వీఆర్వోల సంఘ అధ్యక్షుడు జానకిరామన్



పిచ్చాటూరు జూన్ 8 మనం న్యూస్ :పని ఒత్తిడితో ఆత్మహత్య చేసుకున్న వీఆర్వో మహమ్మద్ హుస్సేన్ మరణానికి కారకులైన వారిపై తక్షణం చర్యలు తీసుకోవాలని స్థానిక వీఆర్వోలు సోమవారం తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి వీఆర్వోల సంఘం పిలుపుమేరకు నిరసన కార్యక్రమం చేపడుతున్నామన్నారు. వీఆర్వో వీఆర్ఏల సమస్యలు పరిష్కరించడంతోపాటు ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కోరారు సంబంధం లేని శాఖల పనులు భారం నుంచి మినహాయించాలని అధిక పని ఒత్తిడి తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదని వివరించారు కార్యక్రమంలో వీఆర్వోల అధ్యక్ష ఉపాధ్యక్షులు జానకిరామన్, ప్రియాంక, వీఆర్వోలు భూపతి, రఘుపతి, కృష్ణ, ఇళయరాజా లతో పాటు వీఆర్ఏలు సర్వేయర్లు, ఏ ఎస్ ఓ పాల్గొన్నా

# కేబీఆర్‌పురం వద్ద మృతదేహం లభ్యం.. వివరాల కోసం పోలీసుల ఆరా



పుత్తూరు, జూన్ 8 : మనం న్యూస్:పుత్తూరు మండలంలోని కేబీఆర్‌పురం గ్రామ పరిధిలో సోమవారం ఉదయం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు అధికారులు తెలిపారు.గ్రామ వీఆర్‌ఏ గోవిందస్వామి ఉదయం సుమారు 8 గంటల సమయంలో కేబీఆర్‌పురం బీసీ కాలనీ సమీపంలోని శ్రీ వినాయకస్వామి ఆలయం వద్ద పల్లిపట్టు–కేబీఆర్‌పురం రహదారిపై ఉన్న వంతెనపై ఓ వ్యక్తి విగతజీవిగా పడి ఉన్నట్లు గమనించారు. వెంటనే గ్రామ ఇన్‌చార్జి వీఆర్వో ఎస్. దామోదరంకు సమాచారం అందించారు. అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా, మృతుడు సుమారు 50 నుంచి 55 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన వ్యక్తిగా గుర్తించినట్లు సమాచారం. అయితే అతని పేరు, చిరునామా తదితర వివరాలు తెలియరాలేదని అధికారులు పేర్కొన్నారు.ఈ ఘటనపై పుత్తూరు అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేయగా, ఎస్సై ఎస్. నాగేంద్రబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది. మృతుడి మరణానికి గల కారణాలు, వ్యక్తిగత వివరాలు తదితర అంశాలపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.మృతుడి వివరాలు తెలిసిన వారు పుత్తూరు పోలీసులను సంప్రదించాలని అధికారులు కోరారు. ఇందుకు 9440796728 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

# ఏడీ వినోద్‌ను విధుల నుంచి తొలగించి సమగ్ర విచారణ జరపాలి

- దివ్యాంగ సంఘాల డిమాండ్




చిత్తూరు, జూన్ 8 మనం న్యూస్: అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ) వినోద్‌ను తక్షణమే విధుల నుంచి తొలగించి సమగ్ర విచారణ జరపాలని దివ్యాంగ సంఘాల ప్రతినిధులు జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు సమర్పించిన వినతిపత్రంలో వారు పేర్కొన్న వివరాల ప్రకారం, ఏడీ వినోద్ గత ఆరు నెలలుగా జిల్లాలో బాధ్యతలు నిర్వహిస్తున్న సమయంలో నషాముక్త్ భారత్ అభియాన్ (ఎన్ఎంబీఏ), నేషనల్ యాక్షన్ ప్లాన్ ఫర్ సీనియర్ సిటిజన్స్ (ఎన్ఏపీఎస్సీ) తదితర పథకాల నిధుల వినియోగంలో సుమారు రూ.కోటికి పైగా అవినీతి అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఈ వ్యవహారంపై గత నెల 4వ తేదీన పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేయగా, జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ కోసం డిప్యూటీ కలెక్టర్‌ను నియమించినట్లు తెలిపారు. అయితే నెల రోజులకుపైగా గడిచినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు.అలాగే ఫిర్యాదు చేసినప్పటి నుంచి శాఖలోని క్రింది స్థాయి ఉద్యోగులకు మెమోలు, షోకాజ్ నోటీసులు జారీ చేస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ జిల్లాలోని దివ్యాంగ సంఘాల నాయకుల మధ్య విభేదాలు సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. దివ్యాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో కూడా అవకతవకలు జరిగాయని ఆరోపించారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏడీ వినోద్‌ను తక్షణమే విధుల నుంచి తొలగించి, సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, దివ్యాంగులకు న్యాయం చేయాలని వారు జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఐక్య కార్యాచరణ అతిథులు చంద్రశేఖర్, కార్యదర్శి మురళి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా పాలేటమ్మ తిరుణాల





సోమల జూన్ 8 మనం న్యూస్:సోమల మండలంలోని కందూరు లో రెండు రోజులపాటు నిర్వహించిన గ్రామ దేవత పాలేటెమ్మ జాతర సోమవారం రాత్రి వైభవంగా ముగిసింది. ప్రతి ఏటా జూన్ మొదటి వారంలో ఈ తిరుణాల నిర్వహించడం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఆదివారం మరియు సోమవారం రెండు రోజులపాటు జాతర అత్యంత వైభవం నిర్వహించారు. కందూరు తమ్మి నాయని పల్లి కామిరెడ్డి గారి పల్లి వల్లిగట్ల పంచాయతీల పరిధిలోని అన్ని గ్రామాలలో ఈ తిరుణాల నిర్వహించడం వస్తోంది. ఈ క్రమంలో పోతురాజు సమేత పాలేటమ్మ ను వారం రోజులపాటు గ్రామోత్సవ పూజలు అందుకున్నారు. తిరిగి శనివారం ఉదయం కందూరు సమీపంలోనే అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. ఆదివారం ఉదయం చల్ల కుండలు ఊరేగింపుగా చేసి జాతర ప్రారంభించారు. తర్వాత అమ్మవారిని కందూరు పురవీధుల్లో ఊరేగించి ఆలయానికి చేర్చారు. రాత్రి పూజలు సోమవారం ఉదయం నుంచి ప్రత్యేక పూజలు అందుకున్న అమ్మవారు సాయంకాల నిర్వహించిన పాగేటి ఉత్సవంతో జాతర ముగిసింది. అక్కడి నుంచి అమ్మవారు పుష్ప పల్లకిలో ఊరేగుతూ కందూరు గ్రామం కు చేరారు. ఈ కార్యక్రమాలతో జాతర ముగించినట్లు నిర్వాహకులు ప్రకటించారు

# రికార్డులు చూపకపోతే జరిమానా తప్పదు

సోమల జూన్ 08 మనం న్యూస్ వాహనదారులు పోలీసుల తనిఖీ సమయంలో సంబంధిత రికార్డులు చూపకపోతే జరిమానాలు తప్పవని పుంగనూరు రూరల్ సీఐ సాయినాథ్ అన్నారు. సోమవారం సాయంత్రం ఎస్సై రమేష్ తో కలిసి శ్రీకృష్ణదేవరాయ సర్కిల్ ( కలికిరి క్రాస్) నందు వాహన తనిఖీలను నిర్వహించారు. ఈ సందర్భంగా సక్రమంగా రికార్డులు లేని వాహనాలకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా వాహనదారులతో మాట్లాడుతూ ప్రయాణ సమయంలో డ్రైవింగ్ నియమాలు కచ్చితంగా పాటించాలని తెలిపారు. తనిఖీ సమయంలో రికార్డులు లేకపోతే కచ్చితంగా జరిమాన విధిస్తామని అన్నారు. హెల్మెట్ సీటు బెల్టు ధరించాలని సూచించారు. వాహన తనిఖీల సమయంలో వాటి యజమానులు పోలీసులకు సహకరించాలని కోరారు.

# మలేరియావ్యతిరేక మహోత్సవ కార్యక్రమం

రామకుప్పం జూన్ 8( మనం న్యూస్) మండల పరిధిలోని విజలాపురం పంచాయతీ నందు మలేరియా వ్యతిరేక కార్యక్రమాన్నిడాక్టర్ కే పూజిత డాక్టర్ సాయి శ్రీ మాసోత్సవాలునిర్వహించారుఈ కార్యక్రమం జూన్ 1వ తేదీ నుండి 30 తేదీ వరకు జరుగుతుందని అదేవిధంగా ఈ కార్యక్రమంలో భాగంగా మల్యాల అంతం మన పంతం మలేరియా రహిత సమాజం కోసం ఇప్పుడు మనం సాధించగలం ఇప్పుడు మనం తప్పక సాధించాలి అని ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది దీంట్లో భాగంగా వైద్య సిబ్బందిప్రజలు విజిలాపురంలోని ప్రధాన రహదారి కూడలి ఇందు మానవహారంగా ఏర్పడి మల్యాలపై అవగాహన కల్పించడం అయినది అదే విధంగా దోమలుకుట్టాకుండా చూసుకోవాలని ఇది మన అందరి బాధ్యత అని ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అదేవిధంగా ఎక్కడ నీరు నిలువ లేకుండా చూసుకోవాలని ప్రతి శుక్రవారం డ్రైలీ పాటించాలని ప్రజలకు అవగాహన కల్పించారు కార్యక్రమంలోహెల్త్ అసిస్టెంట్ బాలు ఎల్తేజికేటర్ ప్రమీల సిహెచ్ ఓ,లు ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లుల్యాబ్ టెక్నీషియన్లు గ్రామస్తులు పాల్గొన్నారు.